www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

మంగళవారం 5, ఆగస్టు 2025 పేజీలు: 04




# చెర్లపాలెంలో ఘనంగా ఆంజనేయస్వామి ఆలయ విగ్రహ పునఃప్రతిష్ఠాపన





## ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్‌రెడ్డి దంపతులు

తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిది/ఓరుగంటి సైదులు)-ఆగస్ట్ 4:

మహబూబాబాద్ జిల్లా తొర్రురు మండలంలోని చెర్లపాలెం గ్రామంలో శ్రీ అబయజనేయ స్వామి వారి ఆలయ విగ్రహ పునఃప్రతిష్మాపన మహొూత్సవం సోమవారం రోజు శ్రద్ధాభక్తులతో వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రాజ రామ్మోహన్ రెడ్డి దంపతులు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి దంపతులు, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సభలో లిఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి మాట్లాడుతూ చెర్లపాలెం గ్రామానికి ఈ ఆలయం ఆధ్యాత్మికంగా ఎంతో మిగతా 2లో..



# కొత్త రేషన్ కార్డుల పంపిణీ

- కాంగ్రెస్ ఇచ్చిన మాట తూచా తప్పకుండా నెరవేరుస్తుంది
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సంభు వెంకటరమణ

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్/చారగొండ వెంకటేష్)-ఆగస్టు 4:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తూ రోజురోజుకు ప్రజల ఆధారాబిమానాలు గెలుచుకుంటుందని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంభు వెంకట రమణ అన్నాడు. సోమవారం అమ్రాబాద్ మండలం మంగనూరు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి బీముడు సమక్షంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్లు చెంచులతో కలిపి మొత్తం 160 మంజూరు అయ్యావని పంచాయతీ కార్యదర్శి బీముడు తెలిపాడు. అదేవిధంగా గ్రామంలో 1495 రేషన్ కార్డులు ఉండగా 93 నూతన రేషన్ కార్డులు కొత్తగా మంజూరు అయ్యాయని, 230 మిగతా 2లో..





ఫోకస్ న్యూస్

మంగళవారం 5, ఆగస్టు 2025

# చెర్లపాలెంలో ఘనంగా అభయాంజనేయ స్వామి ఆలయ విగ్రహ పునఃప్రతిష్ఠాపన

(మొదటిపేజీ తరువాయి..)

ప్రాధాన్యత కలిగి ఉంది. గ్రామస్థుల ఏకాగ్రతతో, సమిష్టి కృషితో పునఃప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా జరుగుతున్నందుకు హర్షించటం జరుగుతోంది. దేవుడి ఆశీస్సులతో గ్రామానికి శాంతి, సమృద్ధి కలగాలని ఆకాంక్షిస్తున్నాను అని పేర్కొన్నారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ "ఈ ఆలయం మా స్వగ్రామంలో ఉండటం మాకు గర్వకారణం. భక్తుల భక్తిశ్రద్ధలతో ఆలయం పునఃప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరగడం ఎంతో ఆనందంగా ఉంది. గ్రామస్తుల ఐక్యతకు ఇది నిదర్శనం" అని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ "అంజనేయ స్వామి భక్తులకు ఈ ఆలయం ప్రేరణ స్థలమవుతుంది. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి సాంప్రదాయ విలువలు, ధార్మిక చైతన్యాన్ని అందిస్తాయి" అని అన్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య విగ్రహ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా నిర్వహించబడింది. అనంతరం ప్రత్యేక హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయంలో అన్నదానం నిర్వహించబడింది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, భక్తజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.












## నూతన రేషన్ కార్డుల పంపిణీ

(మొదటిపేజీ తరువాయి..)

మందికి రేషన్ కార్డులు లేనివారికి కూడా దరఖాస్తులు చేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు వెంకటరమణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఎప్పు డూ నిలబడుతూ ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పొలాలు అందే విధంగా ముందుకు వెళుతుందన్నారు. ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన మాట నిలబెట్టి మహిళలకు ఫ్రీ బస్సు, సిలిండర్ రూ. 500 కే ఇస్తూ, ఇల్లు లేని పేదవాడికి ఇల్లు కట్టిస్తూ కాంగ్రెస్ పార్టీ ముందుకె ళ్తుందన్నారు. రేషన్ కార్డుల నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని ఆయన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆధ్వర్యంలో అచ్చంపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ముందుకు వెళుతూ శ్రీకారం చెబుతున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు పంబలి బుచ్చయ్య, హనుమంతు రెడ్డి, ఉమామహేశ్వర పాలకమండలి సభ్యురాలు శంభు శోభ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, పార్టీ నాయకులు కొండపల్లి వెంకటయ్య, మార్కెట్ మెంబర్ హనుమంత్ రెడ్డి, మేరాజ్, శివ, బాబా, రాజులతో పాటు రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చదువు భారం కాదు.. భవిష్యత్తుకు భరోసా

**తొర్రూరు, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ ఓరుగంటి సైదులు) ఆగస్టు 04:**

భవిష్యత్తును ఉన్నంతగా మార్చే చదువును నేడు భారంగా, ఒత్తిడిగా భావిస్తున్న నేటి తరం.. క్రమశిక్షణతో నేర్చుకోవాల్సిన విద్య నేడు విద్యార్థులు శిక్షగా భావిస్తున్న తరుణం.. అంచనాలు అందుకోలేక అనుకున్నది సాధించలేక తీవ్ర ఒత్తిడిలో నేటి విద్యాలోకం.. పేదవాడు అయినా, ధనికుడు అయినా తమ పిల్లలకు ఇవ్వాల్సిన సంపద మంచి చదువు.. చదువంటే పుస్తకాలు, మార్కులు, ఉద్యోగాలు మాత్రమే కాదు నిన్ను నువ్వు సంస్కరించుకునే సాధనం. నీ మీద నీకు నమ్మకాన్ని కలిగించే ఆయుధం, విలువలను నేర్చుకునే అస్త్రం.. సమాజంలో నిన్ను నువ్వు ఉన్నంతగా తీర్చిదిద్దుకోవడానికి వున్న అవకాశం .. నిన్ను ఆత్మస్థైర్యంతో బ్రతికేలా చేసే ఆయుధం చదువు అనేది వ్యక్తి జీవితాన్ని, వ్యక్తిత్వాన్ని మార్చే అత్యంత ప్రభావశీలమైన సాధనం. అయితే, సమకాలీన పరిస్థితుల్లో, విద్యార్థులు చదువును భారంగా భావిస్తున్నారు అలా భావించడానికి అనేక కారణాలు ఉన్నాయి. మార్కుల పోటీ, ర్యాంకుల ఒత్తిడి,సామాజిక, కుటుంబ ఒత్తిళ్లు, మరియు ప్రస్తుత విద్యా విధానం వీటిలో కొన్ని. కానీ, చదువు అసలు ఉద్దేశం ఇది కాదు. చదువు ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించే అత్యంత శక్తివంతమైన మార్గం. నిన్ను ఉన్నస్థితిని నుండి ఉన్నతస్థితికి మార్చగలిగే ఒకే గొప్ప సాధనం.. పేదరికాన్ని, సమాజంలో అసమానతలను తగ్గించగలిగే ఆయుధం.. అలాంటి విద్య భారం కాకుండా ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించే దిక్సూచి గా మారాలంటే వ్యవస్థలో కొన్ని మార్పులు రావాలి.

**చదువు విద్యార్థులకు భారం కావడానికి ప్రధాన కారణాలు:**

**అధిక ఒత్తిడి.:** విద్యార్థులపై తల్లిదండ్రులు, సమాజం, మరియు స్కూళ్లు అధికంగా ఒత్తిడి పెడుతున్నారు. ప్రతిభను అభివృద్ధి చేయడానికి మద్దతు ఇవ్వాల్సిన వారు, మార్కులు, ర్యాంకుల కోసం విద్యార్థులపై విపరీతమైన ఒత్తిడిని పెంచు తున్నారు. ఇది విద్యార్థుల్లో చదువు పట్ల అనాసక్తిని భయాన్ని పెంచుతుంది.

**మార్కుల ఆధారిత వ్యవస్థ:** విద్యార్థుల ప్రతిభను కేవలం మార్కుల రూపంలో మాత్రమే కొలవడం వల్ల వారిలో సహజమైన ప్రతిభను నైపుణ్యాన్ని నేర్చును అవగాహన చేసుకునే అవకాశం తగ్గిపోతుంది.

**ప్రయోగాత్మకత లోపం:** మన విద్యా విధానం బోధనా పద్ధతులు ఇంకా పాత పద్ధతుల్లోనే ఉన్నాయి. విద్యార్థులు గ్రహించేందుకు, అర్థం చేసుకునేందుకు సులభంగా ఉండే విధంగా ప్రయోగాత్మక విద్యను అందించడంలో లోపం ఉంది. బట్టి చదువులు, విద్యార్థిని ఒత్తిడిలో నెడుతున్నాను , కాన్సెప్ట్ అర్థం కాక చదువంటే భయంగా మారే పరిస్థితి వచ్చింది.

**ఆసక్తికి విరుద్ధంగా చదువు:** విద్యార్థుల వ్యక్తిగత అభిరుచులకు విరుద్ధంగా, కోర్సులను లేదా విద్యా విధానాన్ని ప్రేరేపించడం, వారికి ఇష్టమైన కోర్సులలో కాకుండా తల్లిదండ్రుల ఇష్టాలను పిల్లలపై రుద్దడం వల్ల తెలియకుండానే విద్యార్థులు ఒత్తిడికిలోనై చదువులో రాణించలేక తీవ్ర మనో వేదనకు గురవుతున్నారు. విద్య అంటే కేవలం పుస్తకాల పరిధిలోనే కాదుబీ ఇది జీవిత నైపుణ్యాలను, మానసిక స్థైర్యాన్ని, సామాజిక అవగాహనను కూడా అందించాలి. కానీ మన వ్యవస్థలో దీనికి తగిన ప్రాముఖ్యత ఇవ్వడం లేదు. మంచి విద్య వల్ల మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. చదువు పూర్తయిన తర్వాత స్థిరమైన ఆదాయం పొందే అవకాశం పెరుగుతుంది. సమాజంలో గౌరవం హోదా లభిస్తాయి. చదువు ద్వారా విశ్లేషణాత్మక ఆలోచనా విధానం పెరుగుతుంది. ఏదైన సాధించగలమనే ఆత్మవి శ్వాసం పెరుగుతుంది. చదువు ద్వారా ప్రజల్లో సమానత్వం, అవగాహన, బాధ్యతలు పెరుగుతా యి. ఒక సమర్థమైన పౌరుడిగా ఎదగడానికి ఇది తోడ్పడుతుంది. మంచి విద్య ద్వారా వ్యక్తి తన జీవితాన్ని స్వతంత్రంగా నిర్ణయించుకునే సామర్థ్యాన్ని పొందగలడు. భావవ్యక్తీకరణ పెరు గుతుంది, మంచి ఏదో చెడు ఏదో నిర్ణయిం చుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఒక మంచి విద్యతో ఎదిగిన వ్యక్తి తన కుటుంబాన్ని, సమా జాన్ని అభివృద్ధి చేసేందుకు తోడ్పడతాడు. తద్వారా సమాజంలో మెరుగైన జీవన ప్రమాణాలు విలువలు ఏర్పడతాయి. వారి వారసత్వం కూడా ఉన్నత విలువలతో సమాజాభివృద్ధికి తోడ్పడే అవకాశం వుంది. విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే ప్రాక్టికల్ లెర్నింగ్‌ను అందించాలి. పరిశోధనాత్మకంగా విద్యను రూపొందించడం వల్ల వారు ఇష్టంగా నేర్చుకుంటారు. విద్యార్థులను ర్యాంకుల కోణంలో కాకుండా, వారి సామర్థ్యాలను అభివృద్ధి చేసే విధంగా ప్రోత్సహించాలి. ప్రతి విద్యా ర్థిలోని ప్రత్యేకతను గుర్తించి, వారి అభిరుచులకు అనుగుణంగా విద్యను అందించాలి. వినూత్న పద్ధతిలో వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి దాని వలన విద్యార్థులలో నేర్చుకో వాలనే ఆసక్తి మరింత పెరుగుతుంది..

**తల్లిదండ్రుల అవగాహన:** పిల్లలపై ఒత్తిడిని తగ్గించి, వారి అభిరుచులను ప్రోత్సహించేలా తల్లిదండ్రులు మారాలి. వారికి ఎందులో ఇష్టం ఉందో తెలుసుకొని ఆ దిశగా ప్రోత్సహించాలి అంతే కానీ తమ ఇష్టాలను పిల్లలపై బలవంతంగా రుద్దడం చేయకూడదు అది చాలా ప్రమాదం. గ్రామీణ ప్రాంతాల్లో విద్యను అందుబాటులోకి తేవాలి. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులకు కావాల్సిన వనరులను అందించాలి. విద్యార్థులు చదువుతో పాటు కళల్లో, క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించుకునేలా అవకాశాలు ఇవ్వాలి. నేడు చదువు కార్పొరేట్ కబంధ హస్తాలలో వ్యాపారంగా మారింది ఎంతో మంది తల్లిదండ్రులు తమ పిల్లలను గొప్పగా చదివించాలని స్థోమతకు మించి అప్పులు చేసి మరి కార్పొరేట్ విద్యలయాలలో చదివిస్తున్నారు. అది చాలా వరకు పిల్లలపై ఒత్తిడిని తల్లిదండ్రులపై అప్పులను పెంచుతుంది. కాబట్టి ప్రభుత్వాలు వాటిపై దృష్టి పెట్టి సర్కారు బడులలో నాణ్యమైన విద్యను అందించి అలాగే కార్పోరేట్ విద్య కూడా మధ్యతరగతి వారికి అందుబాటులో ఉండేలా చూస్తే నాణ్యమైన, విలువలతో కూడిన చదువు అందరికి అందే అవకాశం ఉంటుంది. డబ్బు ఎలాగైనా సంపాదించవచ్చు కానీ సమాజంలో గౌరవం, హోదా, విలువలు, సంస్కారం వంటివి మంచి నాణ్యమైన చదువుతోనే సాధ్యమవుతుంది అనేది అక్షర సత్యం..

# ఉద్యాన పంటల పెంపకంతోనే పర్యావరణ మార్పులను తట్టుకోగలం

**-తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ దండా రాజిరెడ్డి**



పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

వేగంగా దూసుకొస్తున్న పర్యావరణ మార్పుల నేపథ్యంలో ఉద్యాన పంటలను విరివిగా పెంచాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ దండా రాజిరెడ్డి అన్నారు. పర్యావరణ మార్పులు, పంటలు సంబంధిత అంశాలపై లోతైన పరిశోధన చేసినందుకుగాను ప్రత్యేక పరిశోధన స్థానం ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నట్టు తెలిపారు. తక్కువ నీటితో బాగా దిగుబడినిచ్చే ఉద్యాన పంటలపై దృష్టి సారించాలన్నారు. సోమవారం వనపర్తి జిల్లా మోజెర్లలోని ఉద్యాన కళాశాలలో పర్యటించిన అనంతరం, అనుబంధంగా ఉన్న మదనాపురంలోని విద్యార్థుల ఉద్యాన బోధన క్షేత్రాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పండ్ల తోట్ల సాగుతో పాటు అంతర పంటలు కచ్చితంగా సాగు చేయాలని, అలాగే ఇంకుడు గుంతలను కూడా ఏర్పాటు చేసుకుంటే వర్షాభావ పరిస్థితుల్లో తోటలకు నీటిని అందించవచ్చని పేర్కొన్నారు. మెట్ట ఉద్యాన పంటలైన ఉసిరి, చింత, జామున్, సపోటా, వాక్కాయ, కుంకుడు, దానిమ్మ, సీతాఫలం, మునగ వాటిపై దృష్టి సారించాలని అన్నారు. తక్కువ కాలంలో కోతకొచ్చే కూరగాయలు, ఆకుకూరలు, ఏక వార్షిక రకాలు, ప్రాంతానికి అనువైన ఔషధ మొక్కలను సైతం సాగు చేసుకోవచ్చని తెలిపారు. సకాలంలో కత్తిరింపులు చేయడం, నీటి సంరక్షణ పద్ధతులు చేపట్టడం ముఖ్యమని తెలిపారు. అందుబాటులో స్థానికంగా లభించే వనరులతో మల్చింగ్ ఏర్పాటు చేస్తే తక్కువ నీటితోనే తోటలు ఎండిపోకుండా చూసుకోవచ్చని డాక్టర్ రాజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఏ.భగవాన్, డీన్ డాక్టర్ చీనా, కన్సల్టెంట్ డాక్టర్ కే. వీరాంజనేయులు, అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య, ప్రొఫెసర్లు డాక్టర్ షహనాజ్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శంకర్ స్వామి, డాక్టర్ గౌతమి, డాక్టర్ విద్య, భాస్కర్, నవ్య శ్వేత, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

ఫోకస్ న్యూస్ ( ప్రతినిధి సంగారెడ్డి జిల్లా) ఆగస్టు4



సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో 18వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ మునిపల్లి సత్యనారాయణ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి ఆదేశాలమేరకు మరియు రాష్ట్ర %ు+××జ% ఛైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి సూచన మేరకు వార్డుకి సంబంధించిన 10 మంది లబ్దిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిట్ల ప్రేమ్ కుమార్,సాబేర్,వసీం, శజ్జి,కళావతి,వార్డు ఆఫీసర్ నిఖిల్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఢిల్లీకి తరలిన కాంగ్రెస్ బీసీ నేతలు



**-జెండా ఊపి బస్సును సాగనంపిన చిన్నన్న**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్

తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ వనపర్తి జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ బీసీ నేతలు హలో బీసీ.. చలో ఢిల్లీ అనే నినాదంతో సోమవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వనపర్తి నుంచి తరలి వెళ్లే బీసీ నేతలకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆర్టీసీ బస్సుకు జెండా ఊపి సాగనంపారు. ఆ తర్వాత వారు హైదరాబాద్ లో రైలు ఎక్కి ఢిల్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటిసారిగా కులగణన చేపట్టి అట్టి బిల్లును రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తెలుపగా కేంద్ర ప్రభుత్వాన్ని బీసీ బిల్లు ఆమోదించి షెడ్యూల్ 9లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత మల్లికార్జున ఖర్గే, లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేలా బీసీల చిరకాల ఆకాంక్ష నెరవేర్చేందుకు ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, కోళ్ల వెంకటేష్, పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటయ్య యాదవ్, మణిగిల్ల బాలరాజు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, ఇర్ఫాన్, చందు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గట్టు యాదవ్ జన్మదిన వేడుకలు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ 54వ, జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ నేతృత్వంలో పలువురు మాజీ కౌన్సిలర్లు, నాయకులు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో కేక్ కోసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గట్టు యాదవ్ రాజకీయ నేపథ్యం లేని కుటుంబం నుంచి మునిసిపల్ చైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఎదిగి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి ఎంతో నమ్మకస్తుడిగా గుర్తింపు పొందాడని కొనియాడారు. భగవంతుడి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో మరెన్నో పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్లు బండారు కృష్ణ, ఉంగలం తిరుమల్, పెండ్యం నాగన్న యాదవ్, కంచె రవి, స్టార్ రహీం నాయకులు జోహార్ హుస్సేన్, హేమంత్ ముదిరాజ్, డానియల్, యుగంధర్ రెడ్డి, చిట్యాల రాము, ఆరిఫ్ పాషా, క్రాంతి కుమార్, మేస్త్రి శ్రీనివాసులు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా కీమ్యా నాయక్ బాధ్యతల స్వీకరణ

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా కీమ్యా నాయక్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన వెంకటేశ్వర్లు హైదరాబాద్ ఫ్యూచర్ సిటీకి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గా విధులు నిర్వహించి వెయిటింగ్ లో ఉన్న ఆయనకు వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ గా పోస్టింగు లభించింది. ఈ సందర్భంగా కొత్తగా వచ్చిన అదనపు కలెక్టర్ కు కలెక్టరేట్ పరిపాలన అధికారి భాను ప్రకాష్ పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు.

# భూ భారతి దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలి

**- రాష్ట్ర రెవెన్యూ సెక్రెటరీ డి.ఎస్. లోకేష్ కుమార్**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



భూభారతి చట్టంలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సత్వర చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సెక్రటరీ లోకేష్ కుమార్ అదరపు కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల వారీగా రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అదనపు కలెక్టర్లతో రెవెన్యూ సెక్రెటరీ సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని సూచించారు. ఆగస్టు 15న ఎల్.బి.స్టేడియం లో గ్రామ పరిపాలన అధికారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తారని, అందుకు అవసరమైన ఖాళీలు, రోస్టర్ తదితర ప్రక్రియ సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కిమ్య నాయక్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో రెవెన్యూ సదస్సు సందర్భంగా 7648 దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిష్కరించడానికి ఇప్పటి వరకు 8837 నోటీసులు జారి చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 696 దరఖాస్తులను ఆమోదించి అప్డేట్ చేసినట్లు తెలిపారు. నిబంధనలు పాటిస్తూ మిగిలిన దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచుతామని తెలియజేశారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, పరిపాలన అధికారి భాను ప్రకాష్, డి. సెక్షన్ సూపరింటెంట్ మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగకు ప్రత్యేక ఏర్పాట్లు

## సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్ మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 04



తొర్రూర్ పట్టణంలోని అంబేద్కర్ నగర్లోని ముత్యాలమ్మ టెంపుల్ దగ్గర సి ఐ గణేష్ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొనుగోటి సోమేశ్వరరావు తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బోనాల పండగ ధార్మిక ఉత్సవాలకు మణిహారం మాతృ శక్తికి అంకితమైన ఈ బోనాల ఉత్సవం నగరానికి ఆధ్యాత్మిక వెలుగు నింపుతుందని అని అన్నారు తొర్రూర్ భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా అని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని శానిటేషన్. త్రాగునీరు. విద్యుత్ దీపాల అలంకరణ ఏర్పాట్లలో ఇప్పటికే మున్సిపల్ సిబ్బంది నిమగ్నమయ్యారని అని అన్నారు కావున భక్తులు తీసుకువచ్చే బోనాలు అమ్మవారికి సమర్పించి ఆనందంగా పండగను జరుపుకోవాలని కోరారు.

సీఐ గణేష్ మాట్లాడుతూ..

బుధవారం జరిగే బోనాల పండుగ తొర్రూరు పట్టణ ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఇది కేవలం భక్తి భావన మాత్రమే కాదని ఒక కుటుంబ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే సందర్భం అని అన్నారు. పోతరాజుల ఆటలు డప్పులు నృత్యాలు మతపరమైన ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తాయని కావున తొర్రూరు పట్టణ ప్రజలు టెంపుల్ కి వెళ్లేదారిలో ట్రాఫిక్ ఆంక్షలు విధించడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరు సహకరించాలని టెంపుల్ మొత్తం సీసీ కెమెరా సర్వే లైన్స్ లో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్ మున్సిపల్ మాజీ చైర్మన్ రామచంద్రయ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ మచ్చ సురేష్ కాంగ్రెస్ నాయకులు దొంగరీ శంకర్. బిజ్జాల అనిల్. మనోహర్. కుశాల్ అశోక్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు పనులు నాణ్యవంతంగా చేపట్టాలి

## -సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఇందిరాపార్క్ సమీపంలో నూతనంగా చేపట్టిన సిసి రోడ్డు పనులు నాణ్యవంతంగా చేపట్టాలని నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్ సూచించారు. పాత బస్టాండ్ వైపు నుంచి కొత్తకోటకు వెళ్లే దారిలో మేఘన మెడికల్ షాపు ఎదుట చేపట్టిన రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా సతీష్ కుమార్ తో పాటు ప్రముఖ వ్యాపార వేత్త ఎస్ ఎల్ ఎన్ రమేష్, పరశురాం మరికొందరు నాయకులు రోడ్డును సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు 18 ఇంచుల సీసీ రోడ్డు వేస్తుండడంతో సమీపంలోని షాపుల నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు.

## విద్యుత్ సంఘం నేతలు ఐక్యంగా ఉద్యమించాలి.

### -టిఆర్.వి కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కె.వి జాన్సన్.

### -50 మందికి పైగా చేరికలు.

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

తెలంగాణ విద్యుత్ సంస్థలోని అపరిష్కృత సమస్యల పరిష్కారం కొరకు రికగ్నైజ్డ్ కార్మిక సంఘాలతో పాటు ఇతర ముఖ్య సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని టి ఆర్.వి కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కె వి జాన్సన్ అన్నారు. సోమవారం వనపర్తి లో టి ఆర్ వి కె ఎస్ ఎస్ పి డి సి ఎల్ కంపెనీ కార్యదర్శి పి కరెంట్ రావు అధ్యక్షతన జిల్లా సంఘ సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఐఎన్ టియుసి 327 యూనియన్ వనపర్తి జిల్లా కార్యదర్శి, టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ సురభి భాస్కరరావు ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యు సి 327 యూనియన్ కు రాజీనామా చేసి సుమారు 50 మందికి పైగా టి ఆర్ వి కె ఎస్ సంఘంలో చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారు గుండ్ల రమేష్, గౌరవ అధ్యక్షులు కోడూరి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గోపాలరావు, సురభి భాస్కరరావు, కరెంట్ రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోతురాజు రమేష్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేంద్ర పాల్, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు అయ్యన్న, మెదక్ జిల్లా కార్యదర్శి ఓరం సత్యనారాయణ, కోట శ్రీనివాస్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రుక్మయ్య, వినయ్, నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుజ్జన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# CITU జిల్లా 5 వ మహాసభల ఆహ్వాన సంఘ సమావేశం..

## సదాశివపేటకు CITU రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు రాక

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( సంగారెడ్డి జిల్లా) ఆగస్టు 4



సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ జిల్లా ఐదవ మహాసభలు సదాశివపేట పట్టణంలో సెప్టెంబర్ 20 21 తేదీల్లో జరుగుతున్నాయని ఈ మహాసభల జయప్రదం కోసం రేపు సదాశివపేట పట్టణం బంగారు మైసమ్మ గుడి ఫంక్షన్ హాల్ లో ఆహ్వాన సంఘ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు గారు హాజరవుతున్నారని, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు.

ఈ సందర్భంగా %ఎ% ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ప్రాంతంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం సిఐటియు అని అన్నారు పరిశ్రమలలో యూనియన్లు పెట్టి కార్మికుల సౌకర్యాల కోసం మెరుగైన వేతన ఒప్పందాలు సాధిస్తూ జిల్లాలోనే కార్మిక పక్షపాతిగా %జఱుఖ% సంఘం పనిచేస్తుంది అన్నారు. ఈ సంఘం జిల్లా మహాసభలు సదాశివపేటలో నిర్వహించాలని సిఐటియు సంగారెడ్డి జిల్లా కమిటీ నిర్ణయం చేయడం జరిగింది అన్నారు మహాసభల జయప్రదం కోసం రేపు ఆహ్వాన సంఘ సమావేశం ఉంటుందని ఈ సమావేశంలో అన్ని రంగాల కార్మికులు పరిశ్రమ కార్మికులు శ్రమజీవులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

రేపు జరిగే సమావేశానికి ముఖ్యఅతులుగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు హాజరవుతున్నారని అన్నారు

# కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

## -ఆపదలో అండగా ఉంటాం -

## -మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 04



బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని అవతాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాము సత్యనారాయణ తల్లి కమలమ్మ (85) వృద్ధాప్యంతో సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న దయాకర్ రావు బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు. వారి కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటాను. వారు ఎదుర్కొంటున్న ప్రతి ఆపదలో వారికి మద్దతుగా నిలబడటం నా బాధ్యత,” అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోలకొండ కృష్ణమూర్తి శర్మ, మాజీ ఉపసర్పంచ్ కోట అశోక్, నాయకులు కొమురయ్య, వేణుసాగర్, సోమనర్సయ్య, దయాకర్, శ్రీకాంత్, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరు సిద్దాపూర్ ఆశ్రమ పాఠశాల

## - విద్యార్థుల భవిష్యత్తే మా ప్రధాన లక్ష్యం

## - ప్రధానోపాధ్యాయుడు ఉడుతనూరి మల్లేష్

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి చారగొండ వెంకటేష్ (నేటి ఫోకస్ న్యూస్) ఆగస్టు 4:

జిల్లా వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించిందుకు జిల్లా ఉన్నతాధికారులు, ఆయా ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుల కృషితో విద్యార్థుల సంఖ్య పెంపొందించడం జరిగింది. ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ హాస్టర్స్ లో విద్యా బోధన అందించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు మక్కువ చూపిస్తు హాస్టల్లో చేర్పించడం జరుగుతుంది. ప్రధానంగా అచ్చంపేట మండల పరిధిలోని సిద్దాపురం గ్రామంలో ఉన్న ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో విద్యార్థుకు ప్రధానోపాధ్యాయుడు ఉడుతనూరి మల్లేష్ ప్రత్యేక పెట్టి విద్యార్థులకు కావలసింది ఇస్తూ విద్యార్థుల మనాన్నలు దోచుకుంటున్నారు. గతంలో ఈ వసతి గృహంలో విద్యార్థుల హాజరు శాతం పూర్తిగా విస్మరించిందని



గ్రామస్తులు ఆరోపించారు. ప్రస్తుతం ప్రధానోపాధ్యాయుడు మల్లేష్ రాకతో ఆశ్రమ పాఠశాల నిశ్శబ్ద విద్య నిలయంగా మారిందన్నారు. ఈ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 143 ఉండగా, ఉపాధ్యాయులు 12 మంది, రెగ్యులర్ ఇద్దరు, కాంట్రాక్టు పద్ధతిలో మరో నలుగురు పనిచేస్తున్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా ఈ ఆశ్రమ పాఠశాల నిలుస్తుందని విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షధ్వనాలు వ్యక్త పరుస్తున్నారు. విద్యార్థులకు ఏ చిన్న అవసరం వచ్చిన ప్రధానోపాధ్యాయుడు మల్లేష్




వారిని ప్రేమగా అక్కున చేర్చుకొని విద్యార్థులకు కావాల్సింది ఇవ్వడం పట్ల విద్యార్థిలు ఆశ్రమ పాఠశాలలో ఉండేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. తల్లిదండ్రులను మర్చిపోయే విధంగా విద్య బోధన అందిస్తూ, విద్యార్థులకు ఆటపాటలతో అబ్బురపరిచే విధంగా ఆశ్రమం పాఠశాలను ముందుకు తీసుకెళ్తున్నారని గ్రామస్తులు కొనియాడారు. ప్రస్తుతం సిద్దాపూర్ ఆశ్రమ పాఠశాలలో షాద్నగర్, కొల్లాపూర్, వనపర్తి, కల్వకుర్తి దూర పట్టణాల నుండి వచ్చి విద్యాబుద్ధుడు నేర్చుకుంటున్నారు. ఒకప్పుడు ఆశ్రమ పాఠశాలలు వేలవేల పోయేవని, ప్రస్తుతం నేడు కళకళలాడుతూ విద్యార్థులు ఉంటున్నాయని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు వర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రుల్లాగా చూసుకోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు వర్షం ప్రకటిస్తున్నారు. కాస్మోటిక్స్ తో పాటు కడుపునిండా భోజనం, సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు స్నాక్స్ ఇవ్వడం పట్ల మరింత చదువుపై మక్కువ చూపిస్తూ ఉండిపోతున్నారు. ఇలాంటి ప్రధానోపాధ్యాయులు ఉండడం పట్ల మా గ్రామం కి ఎంతో సంతోషం గా ఉందని గ్రామస్తులు కొనియాడుతున్నారు.

.......విద్యార్థుల భవిష్యత్తు మా ప్రధాన లక్ష్యం.....

విద్యార్థులు ఎంత దూర ప్రాంతాల నుండి వచ్చి చదువుకోవడానికి మక్కువ చూపిస్తుంటే మేము విద్యాబోధన అందించడంలో వెనుకడుగు వేయమని ప్రధానోపాధ్యాయుడు ఉడుతనూరు మల్లేష్ ఫోకస్ న్యూస్ తో తెలిపాడు. విద్యార్థులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడమే మా దేయమని ఆయన చెప్పుకొచ్చారు.